
# ఎదురుచూసిన రైలు



ప్లాట్‌ఫారమ్ అంతా రద్దీగా, చీదరగా, అసహ్యంగా ఉంది. జనం కుప్పలు కుప్పలుగా కూర్చుని గట్టిగా మాట్లాడుకుంటున్నారు. ఈగలు గుంపులు గుంపులుగా సంతోషంతో కేరింతాలు కొడుతున్నాయి. చుట్టలు, బీడీలు, సిగరెట్ల పొగలు మేఘాల్లా పైకి లేస్తున్నాయి. వర్షం సన్నగా, నాజూగ్గా, తీరిగ్గా కురుస్తోంది. చిరంజీవి కూర్చోవడానికి సీటు కోసం వెదుకుతున్నాడు. కూర్చోవాలని కాళ్ళు గొడవ పెడుతున్నాయి. ప్లాట్‌ఫారమ్ మీద సిమెంటుబెంచీలు ఎక్కువ లే వసలు. ఉన్నవాటిమీద జనం కూర్చున్నారు. జనం కూర్చోగా ఓ బెంచీ విరిగిపోయి కూర్చోవడానికి వీల్లేకుండా పడిపోయింది.

ముందుకి నడుస్తున్నాడు చిరంజీవి కూర్చోవడానికి స్థలం కోసం వెదుకుతూ. ఒకప్పుడు లావుగా, తెల్లగా, అందంగా, దర్జాగా, ధీమాగా నడిచిన చిరంజీవి ఇప్పుడు సన్నగా, గాలికి ఎగిరిపోయేలా, బక్కగా, కర్రలా నడుస్తున్నాడు. చేతిలోని గుడ్డసంచి అతన్ని ఓ పక్కకు గుంజేస్తోంది. గడ్డం పెరిగిపోయి, మాసిపోయి తెల్లటి గుడ్డమీద నల్లటి బార్డర్‌లా కనుపిస్తోంది.

చిరంజీవి ఆగాడు. ఆగి చుట్టూ చూశాడు. చోటు లేదు. ఎక్కడా లేదు. ఉన్న చోటు ఖాళీలేదు. జనం! ఎక్కడ చూసినా జనమే! ఉమ్ముతూ, సిగరెట్లు తాగుతూ, కిళ్లీలు నములుతూ, తింటూ. చెవులు హోరెత్తిపోతున్నాయి.

వీళ్లందరూ ఎందు కింత గట్టిగా మాట్లాడుకుంటారు? అస లేం మాట్లాడుకుంటారు? చిరంజీవి కాళ్ళు లాగేస్తున్నాయి. ఇక నించోలేడు. కష్టం. ఎక్కడో చోట కూలబడాలి. రైలు...ఈ పాడురైలు లేటు. ఎంతో తెలియదు. అరగంట అంటాడు ఎ. ఎస్. ఎమ్. కాదు, ముప్పావు గంట అంటాడు టికెట్ కలెక్టర్.

అబద్ధం! గంట అంటారు ప్రయాణికులు. అస లెప్పు డది వస్తుందో?

తెలియదు. ఎవ్వరికీ తెలియదు. ఒకోసారి అసలు రాదుకూడా!

చుట్టూ కలియజూశాడు చిరంజీవి.

కాంటీన్ పక్కగా కొంచెం స్థలం ఉంది. కాని, చాలా బొద్దింకలు నించుని ఉన్నా యక్కడ! కూర్చోవాలంటే వాటిని తరిమేయాలి. ఓ ముష్టివాడొచ్చి వాటిని తరిమేసి తను అక్కడ కూలబడ్డాడు.

చిరంజీవిని నీరసం ఆవహించింది. కాళ్ళు పీకేస్తున్నాయి.

వర్షం ఎక్కువయింది.

మరికొంచెం ముందుకి నడిచాడు చిరంజీవి. అక్కడ ఓ స్తంభాన్నానుకుని నిలబడ్డాడు. సంచి కింద ఉంచాడు. చెయ్యి తిమ్మిరెక్కిపోయింది బరువుకి. రెండు సార్లు చెయ్యి విదిలించాడు. దగ్గు వచ్చింది—ఉయ్యాలలా, ఉప్పెనలా.

ఒక రిద్దరు చిరంజీవి వంక తిరిగి చూశారు దగ్గుతూంటే. ఓ అర నిమిషం తరవాత తేరుకున్నాడు చిరంజీవి. కళ్ల వెంబడి నీళ్లు తిరిగినాయి. రుమాలు జేబులో కుక్కుకున్నాడు. ఆయాసంగా ఉంది. నీరసంగా ఉంది. గొంతు మంటగా ఉంది. కాళ్లు విపరీతంగా, భరించలేనంతగా నొప్పి పుడుతున్నాయి. మరోసారి చుట్టూ కలియ జూశాడు చిరంజీవి. చూసి ఉలిక్కి పడ్డాడు. ఎదురుగా సిమెంటు బెంచీ మీద అటువైపు తిరిగి కూర్చుంది పార్వతి! నల్లని పువ్వులచీర! పార్వతికి ఇష్టమయిన చీర. . . పార్వతేనా? పక్కనుంచి అలాగే కనుపిస్తూంది. కొంచెం ముందుకి వెళ్లి చూశాడు చిరంజీవి.

పార్వతే! పార్వతే! సందేహం లేదు. తలలో ఎఱ్ఱగులాబీలు. అవును, పార్వతే! మరి పక్కన. . . భర్త? అవును. పార్వతి చేతుల్లో నిద్రపోతూ పసివాడు—మాపాల పాపాయి!

పార్వతి చిరంజీవిని చూడలేదు. భర్త ఏదో చెబుతూ ఉంటే వింటూంది. అప్పుడప్పుడు నవ్వుతూంది. నవ్వి మళ్లీ వింటూంది. వింటూనే తనూ ఏదో అంటూంది.

చిరంజీవి కళ్లవెంబడి నీళ్లు తిరిగినాయి.

పార్వతి చిరంజీవిది. ఆమె భర్త కూర్చున్న స్థలం చిరంజీవి రిజర్వ్ చేసుకున్నది. చిరంజీవి హృదయం పార్వతిది.

చిన్నప్పటినుంచీ కలిసిమెలిసి తిరిగిన పార్వతి.

రెండేళ్ల తరవాత—ఇప్పుడు—ఇన్నాళ్ళూ చూడకుండా గడిపి, కావాలని కలుసుకోకుండా దాక్కొని, అనుకోకుండా ఇప్పుడు కలుసుకుని చూస్తున్నాడు. పాపం! పార్వతి! ఆశ, నిరీక్షణ, నిస్పృహ, దిగులు, కోపం, విరక్తి. ఇప్పుడు, వాటి తరవాత ఇలా. . .

ఉరిమింది ఆకాశంలో. చీకటిలా వ్యాపిస్తున్నాయి మబ్బులు. పార్వతి ఒళ్లోని పాపాయి ఉలిక్కిపడి ఏడుపు మొదలుపెట్టాడు. వాడిని సముదాయిస్తూంది పార్వతి. సముదాయిస్తూనే చిన్నగా నవ్వుతూంది. నవ్వు! పార్వతి అందంగా, చాలా మందికి అందని వరంలా తీయగా నవ్వుతుంది.

పార్వతి నవ్వు చూస్తూ కూర్చోవడం చిరంజీవికి హాబీ ఒకప్పుడు.

మొదటిసారిగా పార్వతి నవ్వులోని వింత అందాన్ని, తీయని అనుభూతిని చిరంజీవి గమనించిన రోజు—

చిరంజీవి పరాసుపేటలోని మామిడి తోటలో దొంగతనంగా మామిడి చెట్టెక్కి కాయలు కోస్తున్నాడు. పార్వతి వాటిని ఏరి పుస్తకాల సంచిలో వేసుకుంటూంది. తోటమాలి వస్తాడేమో అని నాలుగు వైపులా జాగ్రత్తగా చూస్తూంది. సంచీ నిండిపోయింది. చాలన్నా వినకుండా చిరంజీవి ఇంకా మామిడికాయలు కోస్తున్నాడు. అప్పుడు తోటమాలి వస్తున్నాడని ఖంగారుగా అరిచింది పార్వతి. చిరంజీవి గాబరాగా చెట్టు దిగసాగాడు. కాలు జారిపోయింది. కొమ్మమీద నుంచి కిందికి పడ్డాడు. మోకాలు కొట్టుకుపోయింది. చేతుల మీద గీరుకుపోయింది. అప్పుడు చిరంజీవిని చూసి విరగబడి నవ్వటం మొదలుపెట్టింది పార్వతి. భుజానికి మామిడికాయల సంచి, పొట్టి ఎఱ్ఱ గౌనూ, చేతిలో పుస్తకాలూ, చిన్న జడా. నవ్వుతూన్న పార్వతిని కోపంగానూ, ఆశ్చర్యంగానూ చూశాడు చిరంజీవి.

ఆ నవ్వూ, నవ్వుతున్నప్పుడు తోడుగా కలిసి నవ్వేస్తున్న ఆ కళ్లూ, ఆ పార్వతీ చిరంజీవి హృదయంలో శాశ్వతంగా ముద్రించుకుపోయాయి. ఆ నవ్వులో నైర్మల్యం, ఓ వింతదనం కనుపించినాయి చిరంజీవికి.

"ఆపు! ఏమి టా నవ్వు?. . ."

పార్వతి అతి కష్టంమీద ఆపుకుంది.

"దెబ్బ తగిలిందా?" అంది నవ్వు ముఖంతోనే.

"హుఁ! మరేం ఫర్వాలేదులే! ఇంకోసారి ఇలా చేశావంటే నిన్నిక్కడికి తీసుకు రాను!" నెత్తురు వస్తున్న చోట ఇసుక జల్లుకుంటూ అన్నాడు.

ఇద్దరూ స్కూలుకి వచ్చారు. అక్కడ వాళ్ల జట్టు వాళ్లందరూ కూర్చుని ఉప్పూ కారం అద్దుకుని మామిడి కాయలు తినేశారు.

**అతడు చేయదలచుకున్నదేదో అది చేశాడు. దాన్ని మోసం కాకపోతే, ద్రోహం కాకపోతే, అన్యాయం కాకపోతే అతడికి ఇష్టమైన పేరు ఏదో పెట్టి పిలవవచ్చు. క్షమార్పణలు ఎందుకు? ఇంక ఏముందని క్షమాపణలు? కాదవడానికిమాత్రం ఎవరు ఉన్నారు? ఆనాటి ఆమె లేదు. ఆమె ఈనాడు అదే పేరుతో తిరుగుతున్న జీవచ్ఛవం. ఇంక కనుపించవద్దంది ఆమె. అది అతడికొక శాపమా, వరమా?**

చిరంజీవి ఆలోచిస్తూనే ఉన్నాడప్పటినుంచీ — 'పార్వతి నవ్వెందు కలా తమాషాగా, వింతగా, ప్రత్యేకంగా ఉంటుంది?'— అని.

అప్పటినుంచే పార్వతిని నవ్విస్తూ, అందులో అందాన్ని ఆనందంగా గమనిస్తూండడం అలవాటయిపోయింది.

వర్షం ఎక్కువయింది. చలిగాలి ఉండిఉండి విదిలించి వీస్తూంది.

పాపాయి ఏడుపు ఆపలేదు. పార్వతి సముదాయించటం మానలేదు. పాపాయిని ఎత్తుకొని లేచి నించుంది. నించొని చిరంజీవి నించున్న వైపు అడుగులు వేసింది. చిరంజీవి గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. చూస్తుందేమో? చూస్తే మాట్లాడుతుందా? చూడనట్లు వెళ్లిపోతుందా? మరో వైపు తిరిగి నించున్నాడు చిరంజీవి. పార్వతి దాటి ముందుకి వెళ్లింది. ప్లాట్‌ఫారం అంచు వరకూ వెళ్లి నించుంది. వర్షం నీళ్లను చేయి చాచి అందుకుని పాపకు చూపిస్తూంది. పాపాయి ఏడుపు ఆపేశాడు. చిన్నగా నవ్వుతున్నాడు. వెనక్కు తిరిగింది పార్వతి. చిరంజీవి కళ్లప్పగించి చూస్తూండి పోయాడు. తప్పించుకోవడం కుదరదు. పార్వతి నాలు గడుగులు ముందుకు వేసి ఆనాలోచితంగా తల ఎత్తి చిరంజీవిని చూసింది. చిరంజీవి ఆమె వంకే చూడసాగాడు. పార్వతి అక్కడే బొమ్మలా నిశ్చేష్టురాలయి చిరంజీవినే చూస్తూ నించుండిపోయింది. భుజంమీద పాపాయీ, బెంచీమీద కునికిపాట్లు పడుతున్న భర్తా, ప్లాట్‌ఫారంమీద జనం, మిగతా ప్రపంచం-అన్నీ మరిచిపోయింది. పార్వతి కళ్లలో చిరంజీవి, చిరంజీవి కళ్లలో పార్వతి వెదుకుతున్నారు. మనసు లోని భావాల్నీ, హృదయంలోని బాధనీ కళ్లలో చదవడానికి ప్రయత్నిస్తున్నారు.

చిరంజీవికి కళ్ల నిండుగా నీళ్లు వచ్చినాయి.

పార్వతి—సరిగ్గా ఇలాగే కళ్ల నిండుగా నీటితో పార్వతి—ఆ రోజుకూడా ఇలాగే చిరంజీవి ఎదురుగా నించుంది.

చిరంజీవి అప్పుడు ఇలా అధైర్య పడలేదు. ఇలా ఉక్కిరిబిక్కి రవలేదు. కళ్ల వెంబడి నీళ్లు పెట్టుకోలేదు.

"రేపటినుంచి నేను మీ ఇంటికి రాను, చిన్నా!"

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు చిరంజీవి.

పార్వతి తల దించుకుంది. లంగా, ఓణీ, రెండు జడలు, నవ్వుతూన్నప్పుడు మనోహరంగా, వింతగా కనుపించే అందం.

"అమ్మ కోప్పడింది. నే నిప్పుడు చిన్న పిల్లను కానుట. మగాళ్లతో అలా మాట్లాడకూడదట!"

చిరంజీవికి నవ్వు వచ్చింది. "సరే! అట్లా అయితే వెళ్లిపో! ఇప్పుడే పో!"

"చిన్నా!" కళ్ల వెంబడి నీళ్లు కారిపోతున్నాయి పార్వతికి.


జాలి వేసింది చిరంజీవికి.

"నాతో మాట్లాడితే తప్పేమిటి? మనం ఎలాగూ పెళ్లి చేసుకొంటాము కదా?. . ."

పార్వతి సిగ్గుపడింది.

"కానీ, మన కులం. . ."

"ఛఫ్! ఎవ్వరికీ ఇష్టం లేకపోయినా సరే! నాకు ఉద్యోగం దొరకగానే ఇద్దరం దర్జాగా రిజిస్ట్రారాఫీస్‌లో పెళ్లి చేసుకుందాం! సరేనా? అంతే! కాని, నువ్వు నా క్కనబడడం మానేస్తే నేను ఒప్పుకోను. ఒక్క రోజయినా ఉండ




యాచనకు వచ్చి కూడా అతడు పోజు కొట్టసాగాడు.

"అయిదు రూపాయలకు తక్కువిస్తే తీసుకోను!

"రోజంతా తిండి పెట్టితేకాని తినను!

"సిల్కు కండువా తప్ప మరేమిచ్చినా ఒంటిమీద వేసుకోను ...!"

ఎదుటి పెద్దమనిషి అడ్డు వచ్చి ఇలా అన్నాడు:

"నేను మీకు నాలుగు రూపాయల తొంభై పైసలు ఇచ్చి, ఒక్క పూట భోజనం పెట్టి, సాదా కండువా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాను!"

శేమ. రోజా కొక్కసారయినా నువ్వు నవ్వుతూంటే చూస్తూండాలి. . .''

నవ్వుకొంటూ వెళ్లిపోయింది పార్వతి.

కాని,ఇప్పుడు కళ్లనీళ్లతో ఎదురుగా ఉన్న పార్వతిని చిరంజీవి సముదాయించ లేదు. ధైర్యం చెప్పలేదు. అసలు మాట్లాడలేదు. కానీ, ఏదో చెప్పాలనీ, మనసులోని బాధంతా వెళ్లగక్కాలనీ హృదయం ఎగిరిపడుతూంది.

''పార్వతీ!'' నెమ్మదిగా, స్పష్టంగా పిలిచాడు చిరంజీవి.

పార్వతి తేరుకుంది. పీడ కల లోంచి లేచినట్లు చుట్టూ చూసింది. భుజం మీద పాపాయిని చూసింది. బెంచీ మీద భర్తని చూసింది. తమవంకే చూస్తున్న ప్రయాణీకులను చూసింది. తనను చూసుకుంది. చిరంజీవిని చూసింది.

మరొక్క క్షణంకూడా నించోకుండా టకచక నడిచి భర్త పక్కన కూర్చుండి పోయింది. ఆమె కళ్ల వెంబడి నీళ్లు జలజల కారుతున్నాయి.

'వద్దు! వద్దు, పార్వతీ! నువ్వు ఏడవవద్దు. నీ కళ్ల వెంబడి నీరు చూడటం నా వల్ల కాదు. నేను ఇంకా జీవిస్తూంది ఇందుకోసం కాదు. నవ్వాలి, పార్వతీ! జరిగిందంతా ఓ కలగా, తీయని అనుభూతిగా, గుర్తుకి రాని ఓ అంద మయిన జరిగిన సంఘటనగా తలుచుకుని మరిచిపోవాలి. నీ పాపనూ, భర్తనూ చూసుకుని నవ్వుతూ, వాళ్ల జీవితం కూడా నవ్వులతో నింపాలి. అంతేగాని, ఈ పక్షి కోసం, దిక్కులేని చిరంజీవి అనే ఈ 'నా' అనేవారు లేని దౌర్భాగ్యుడి కోసం కన్నీరు పెట్టవద్దు... పార్వతీ! ప్లీజ్!'

చిరంజీవి కళ్ల వెంబడి నీళ్లు కారిపోతున్నాయి ప్రవాహంలా.

''పార్వతీ! పార్వతీ!''

ఏనాడో దూరమయింది. కావాలని మనసుకీ, హృదయానికీ, కోరికలకీ వ్యతి రేకంగా, బలవంతంగా దూరం చేసు కొన్నాడు పార్వతిని. మానసిక చిత్రవధ అనుక్షణం.

'గుర్తుందా, పార్వతీ? చిన్నప్పుడు మనిద్దరం కలిసి మా ఇంటి వెనక ఉన్న పూలచెట్టుమీద పాకుతున్న ఓ అందమయిన రంగురంగుల పురుగుని పట్టుకున్నాం. కాసేపు దానితో ఆడుకున్న తరవాత నేను ఓ రాయి తీసుకుని దాన్ని కొట్టి చంపేశాను. అప్పుడూ ఇలాగే నువ్వు ఏడిచేశావ్! ఆ రోజంతా నాతో మాట్లాడలేదు. అదే పురుగు 'విధి' రూపంలో నా మీద ప్రతీకారం తీర్చుకుంటూంది, పార్వతీ! నా మనసుని బండరాళ్లతో కొట్టి, చంపి—అబ్బ!. . .'

వర్షానికి గాలి తోడయింది. ఉండి ఉండి వలలా షెడ్ లోపలకు విసిరి కొడుతూంది. చిరంజీవి తడిసిపోయాడు. అయినా, జరగలేదు. అక్కడే నించు న్నాడు. పక్కన ఉన్న స్తంభం అతన్ని తన మీదకు లాక్కుంది.

పార్వతి ఏడుస్తూంది వెక్కి వెక్కి. చిరచెంగుతో కన్నీళ్లు తుడుచు కొంటూంది. పార్వతిని చూస్తూంటే చిరంజీవికి దుఃఖం ఆగటం లేదు. కళ్ల వెంబడి నీరు ఆగటం లేదు. పార్వతిని దగ్గరకు తీసుకుని ఓదార్చాలని ఉంది. క్షమార్పణ చెప్పుకోవాలని ఉంది. బతిమాలాలని ఉంది. ఆమె ఒళ్లో తల పెట్టుకుని ఏడ్చేయాలని ఉంది. పార్వతి చిరంజీవి వంక చూస్తూనే ఏడుస్తూంది. పాపాయి ఆమె ఒళ్లో పడుకుని ఏడుస్తున్నాడు.

'నేను ఊరు వదిలి, పట్నానికి ఉద్యోగం కోసం వచ్చేస్తూంటే నువ్వు మా ఇంటి కొచ్చావు కదూ, పార్వతీ? నన్ను కౌగిలించుకుని విలపించావు! నన్ను వదిలి ఉండలేననీ, నిన్నుకూడా తీసుకువెళ్లమనీ బతిమాలావు! నిన్ను చూస్తూంటే నాకూ దుఃఖం ఆగలేదు. నేను ఏడిచేశాను. ఎందు కనుకొన్నావు, పార్వతీ! నీ కళ్లలో నీళ్లు నిలవడం నేను సహించలేను. నువ్వు ఏడవకూడదు, పార్వతీ! నువ్వు అందుకు

**యఱ్ఱంశెట్టి రమాదేవి**

పుట్టలేదు.'

''వీలయినంత త్వరలో వచ్చి, మనకి మా వాళ్లు పెళ్లి చేస్తారో, లేక మనమే చేసుకోమంటారో తేల్చుకుని నిన్ను తీసు కెళ్లిపోతాను. . .'' దృఢంగా, ధైర్యంగా, ఉద్రేకంగా అన్నాడు చిరంజీవి.

ఆ దృఢత్వం, ధైర్యం, ఉద్రేకం ఏమయినాయి?

పార్వతి మనసులో అనుకొని ఉంటుంది—ప్రశ్నార్థకంగా, కోపంగా, దిగులుగా.

తరవాత దిగులు స్థానంలో విరక్తి. ప్రేమ స్థానంలో ద్వేషం.

జనమంతా హడావుడిగా లేచి నించు న్నారు. రైలు వచ్చేస్తూంది. పార్వతి భర్త తనూ లేచి నించున్నాడు.

పార్వతి ఎక్కవలసిన రైలు వచ్చే స్తూంది. చిరంజీవి వెళ్లవలసిన రైలు రావటం లేదు. అది లేటు. దారుణంగా లేటయింది. పార్వతి భర్త బండి ఆగ



భార్య ( భర్తతో ) — ఇంత ఎత్తునుంచి ఎవరైనా క్రిందపడితే — అమ్మో! ఇంకేమైనా ఉందా!

కుండానే ఓ పెట్లో ఎక్కేశాడు సీట్ల కోసం. పార్వతి పాపాయిని ఎత్తుకుని నించుంది. చిరంజీవి వంక చూస్తూంటే ఆమెకి కన్నీళ్లు ఆగటం లేదు. పెదాలు అదురుతున్నాయి. కాటుక కిందకు అలుము కొంటూంది. ముఖం ఎర్రబడుతూంది.

'పార్వతీ! ఏడవకు, పార్వతీ!. . .'

ఏడిచేస్తున్నాడు చిరంజీవి.

'ఆఖరు సారి నువ్వు వ్రాసిన ఉత్తరం —అనేక సార్లు ఇలాగే ఏడుస్తూ చదువుకున్నాను, పార్వతీ! నువ్వు గుర్తుకి వచ్చిన ప్రతి క్షణమూ ఆ ఉత్తరాన్ని కళ్లముందు ఉంచుకొంటాను. ఆ ఉత్తరమంతా నువ్వే కనిపిస్తావు నాకు. ఆశగా నా కోసం, కనీసం నా జవాబు కోసం ఎదురుచూస్తూన్న నీ కళ్లు, దిగులు కమ్ముకున్న నీ ముఖం— వీటినే చూస్తాను అందులో.''

''చిన్నా! నువ్వు నన్నెందుకు నిర్లక్ష్యం చేస్తున్నావో నాకు తెలియదు. వెళ్లే టప్పుడు నువ్వు చెప్పిన మాటలూ, ఓదార్పులూ ఏమయిపోయినాయి? ఇంత లోనే నే నంటే నీకు విముఖత్వం కలిగిందా?''

చిరంజీవి కన్నీళ్లు తుడుచుకోవ డానికి ప్రయత్నం చేస్తున్నాడు.

'నన్నంత నీచుడుగా ఎలా ఊహించుకోగలిగావు, పార్వతీ? నువ్వంటే విముఖత్వమా? నా ప్రాణం నువ్వు. నా జీవితం నువ్వు. నీ మీద నాకు విముఖత్వమా?'

''అసలు సంగతి వ్రాస్తున్నాను. నాన్నగారు నాకు ఓ సంబంధం నిశ్చయిం చారు. నే నెంత ఏడిచినా వినలేదు. పెళ్లి ఎప్పుడు చేస్తారో తెలియదు. నువ్వు ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా వచ్చి నన్ను తీసుకెళ్లు. నాకు పిచ్చి ఎక్కినట్లుంది. నీ దగ్గరినుంచి ఉత్తరాలు లేవు. ముం దేమౌతుందో తెలియదు. నీ కోసం ఎదురుచూస్తుంటాను. . .''

'వద్దు, పార్వతీ! నా లాంటి దురదృష్టవంతుడి కోసం ఎదురు చూడకు. నన్ను నమ్ముకుని నువ్వెందుకు దురదృష్టవంతురాలి వవాలి? అందుకే నీకు జవాబు వ్రాయలేదు. వ్రాస్తే ఏమౌతుందో నాకు తెలుసు. నన్ను వెదుక్కుంటూ వస్తావు. లేకపోతే ఏదో అఘాయిత్యం చేస్తావు. . . అవును, పార్వతీ! అటువంటి దారుణమయిన నిజాన్ని దాచి ఉంచుకున్నాను. . .'

''చిన్నా! నువ్వు రాకపోతే నే నేం చేస్తానో నాకే తెలియదు. నీకు కాకుండా బ్రతకటం నా కిష్టం లేదు. నామనసూ, శరీరం, అందులో ప్రతి

# వస్తుంది గుర్తించే సత్వం

ఎవ్వరూ గుర్తింపలే దా వ్యక్తిని
ఎవ్వరూ గ్రహించుకోలే దా శక్తిని!
వెళ్లిపొయ్యా డతడు
ఈ లోకాన్ని విడిచి — మర్త్యలోకాన్ని విడిచి
వెళ్లేపొయ్యా డతడు!

స్వీయ శీతల పవిూరచ్ఛాయావరణాల్లో
జీవకోట్లకు చిరకాలం సేవ చేస్తూ
తన పూలూ తన పండ్లూ
తన పర్ణం తన కాష్ఠం
తన సర్వస్వం ధారపోస్తూ —
వృద్ధాప్యంలో మహా వృక్షంలా
కూలిపొయ్యా డతడు
అజ్ఞాతంగా — రాలిపొయ్యా డతడు!

## 2

భోగంలో తిరోగమనం
త్యాగంలో పురోగమనం —
జన్మ వాసనా విశేషాలుగా
సంక్రమించి — ఆ మహోమహుణ్ణి
సంతోషపరచాయి —

గిరి శిఖరాలు వదలి
తరలివస్తూ పొరలివస్తూ
తన జలాన్ని సుక్షేత్రాలకు ధారపోస్తూ
కాల పరిణామంలో
అజ్ఞాతంగా అణగిపొయ్యే నిర్ఝరంలా
అఖిల మానవ కోటి హృదయాంతరాళాల్లో
ఆరని దివ్వెగా — అఖండ జ్యోతిగా
వెలగాలని భావిస్తూ భావిస్తూ
వెళ్లిపొయ్యా డతడు
ఎవ్వరూ గ్రహించలే దా శక్తిని
ఎవ్వరూ గుర్తింపలే దా వ్యక్తిని!

## 3

లోకం పొగడలేదని అతని హృదయకోశంలో లేదు
లోకం తెగడినప్పుడూ అతడు నిర్లిప్తంగా చూచాడు
ఏకైక గమనం — ఎదురులేని పయనం!
వెనుక ముందుకు చూడకుండా
వచ్చిన పని ముగించుకొని
ఈ లోకంలో తన బాధ్యత గుర్తించుకుని
తన కార్యం సాధించుకుని
వెళ్లిపొయ్యా డతడు
వచ్చిన త్రోవలో
మళ్లిపోయా డతడు —

## 4

కలుకుచూపులు ప్రసరించింది లోకం
విలుచుకపడింది లోకం —
అతడు బ్రదికినన్నాళ్లూ
నానా బాధలూ పెట్టింది ఈ లోకం,
అతనిలో సంచలనం లేదు —
స్వీయ బాంధవ్యాన్ని లోకానికి తెలిపాడు
హాయిగా కన్నులు మోడ్చాడు!
ఆ వ్యక్తినీ — ఆ శక్తినీ
అవ్యాజమైన సేవాసక్తినీ
వస్తుంది గుర్తించే సత్వం
చస్తుంది స్వార్థపరత్వం —
అజ్ఞాతంగా — అందరిలో జీవిస్తూ
వెళ్లిపోయిం దా జ్యోతి
వెదకబోతూంది నా గీతి!!

—బెళ్లూరి శ్రీనివాసమూర్తి

అణువూ నీది. అంతే! ఇవి మరొకరికి చెందవు. . . నీ. . . కేవలం నీ,

— పార్వతి."

"పద! సీట్లు దొరికినాయి. . ." తిరిగి వచ్చి అన్నాడు పార్వతి భర్త.

సామానులు తీసుకుని అతను ముందుకి వెళ్లిపోయాడు. పార్వతి పాపతో అతన్ని అనుసరించింది.

చిరంజీవికి గుండెలు విపరీతంగా కొట్టుకొంటున్నాయి. ఏదో పిచ్చి ధైర్యం వచ్చినట్లయింది.

'చెప్పాలి! పార్వతితో జరిగింది చెప్పాలి. చెప్పి ఆమెలోని కోపాన్ని పోగొట్టాలి. కాని, ఎలా?'

ఆమె వెనకే నడుస్తున్నాడు చిరంజీవి, జనాన్ని తప్పించుకుంటూ.

పార్వతి ఉండి ఉండి వెనక్కి తిరిగి చూస్తూంది. తడబడుతూ నడుస్తూంది.

ఆమె భర్త చాలా ముందు నడుస్తున్నాడు.

చిరంజీవి, వెనకాల వేగంగా జనాన్ని తప్పించుకుంటూ నడుస్తున్నాడు.

పార్వతి ఖంగారుగా నడుస్తూంది. జనం అడ్డదిడ్డంగా నడుస్తున్నారు.

"పార్వతీ!" పార్వతి పక్కగా నడుస్తూ అన్నాడు చిరంజీవి.

"నన్ను క్షమించు, పార్వతీ!. . . నేను నిన్ను మోసం చేసిన మాట నిజమే! కాని, అందుకు కారణముంది. ఉద్యోగానికి వచ్చిన తరవాత కొద్ది రోజులకే. . ."

పార్వతి ఆగిపోయింది అసహనంగా. ముఖం ఎర్ర కందగడ్డలా అయింది. పెదాలు కోపంతో వణికినాయి. మనిషి ఉద్రేకంతో బుసలుకొడుతూంది.

"చిన్నా! ఇం కెందుకు, చిన్నా? ఇం కేముందని క్షమార్పణలు! నువ్వు చేసేది నువ్వు చేశావు! మోసం కాకపోతే, ద్రోహం కోకపోతే, అన్యాయం కాకపోతే—ఏదో ఒకటి నీ ఇష్టం వచ్చిన పేరు పెట్టు. కాదనటానికి ఆనాటి నీ పార్వతి లేదు. నేను పార్వతి పేరుతో తిరుగుతున్న ఓ శవాన్ని. . . ఇక వెళ్లు. . . మళ్లీ నాకు కనుపించకు. . ." ఏడిచేస్తూ వడివడిగా నడిచి జనంలో కలిసిపోయింది పార్వతి. చిరంజీవి నిశ్చేష్టుడయ్యాడు. ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఇంకేదో మాటాడాలనీ, పార్వతికి జవాబివ్వాలనీ, ఊరడించాలనీ, సముదాయించబడాలనీ అనుకున్నాడు. అడుగు ముందుకి పడలేదు. అలాగే నించుండిపోయాడు.

పార్వతి ఇంజన్ వెనక పెట్టెలో ఎక్కుతూంది. ఆమె భర్త పాపాయిని అందుకుని సహాయం చేస్తున్నాడు. చిరంజీవికి తెలియకుండానే కళ్ల వెంబడి నీళ్లు కారిపోతున్నాయి.

'ఇక కనబడవద్దంది పార్వతి.'

ఇంజన్ కూత వేసింది. నెమ్మదిగా కదిలింది బండి. పార్వతి కిటికీలో నుంచి చిరంజీవి వంకే చూస్తూంది. ఉండి ఉండి చీరచెంగుతో కన్నీళ్లు తుడుచుకొంటూంది.

'వద్దు, పార్వతీ! ఏడవకు! ఇక నేను నీకు కనుపించను. ఇప్పుడయినా కాకతాళీయంగా కలిశాను. నిన్ను చూశాక నీతో మాట్లాడా లనిపించింది. నా గురించి చెప్పాలనిపించింది. నీ మనసులో నా మీద పేరుకుపోయి ఉన్న ద్వేషాన్ని తొలగించా లనిపించింది. కానీ, నువ్వు వినలేదు, పార్వతీ! పైగా నన్ను హింసించావు! ఏమేమో మాట్లాడావు! నీకు తెలియదు, పార్వతీ! నేను నిన్ను నిర్లక్ష్యం చేయడానికి కారణం ఉంది. ఉద్యోగం కోసం ఊరు వదిలిన తరవాత నాకు జబ్బు వచ్చింది. అది మామూలు వ్యాధి కాదు. డాక్టర్లు దానితో చాలా రోజులు పోట్లాడారు. చివరకు అలిసిపోయి ఓడిపోయారు. నే నెంతో కాలం బ్రతకనన్న నిజం స్పష్టం చేసి వెళ్లిపోయారు. అంతే! ఆ రోజునుంచే నాకు నా మీద, జీవితంమీద, ప్రపంచం మీద విరక్తి, విసుగు కలిగినాయి. నీ దగ్గరినుంచి వచ్చే ఉత్తరాలను పిచ్చివాడిలా చదువుకుని గుండెలు పగిలేలా ఏడుస్తూండేవాడిని. ఎంతో కాలం బ్రతకని నన్ను పెళ్లాడి నువ్వేం సుఖిస్తావు! నా కిష్టం లేదు. నా మనసు ఒప్పుకోలేదు. అందుకే నీ ఉత్తరాలకి జవాబివ్వలేదు. ఆఖరి ఉత్తరంలో ఎదురుచూస్తున్నానని వ్రాసినా నీ కోసం రాలేదు. నాకు తెలుసు— నీకు మీ వాళ్లు బలవంతంగానయినా పెళ్లి చేస్తారు. కొద్ది రోజులు నా కోసం బాధపడినా, తరవాత నువ్వు జరిగిన విషయాలు మరిచిపోతావు! అదే, అంతే నేను ఆశించాను. అలాగే జరిగింది. ఇంక కొద్ది రోజులు నేను గుర్తుంటాను నీకు. తరవాత పిల్లలూ, భర్తా, చుట్టాలూ, పెళ్లిళ్లూ— వీటి అడుగున పడిపోతాయి జ్ఞాపకాలు. అంతే నాకు కావలసింది. నే నెన్నో రోజులు బ్రతకను. బ్రతికినన్ని రోజులూ నీకు కనుపించను. చాలా? నీవు కోరిందికూడా అదేగా. . .'

దగ్గు తెరలు తెరలుగా వస్తూంది. గుండెలు, గొంతు పగిలేట్లు దగ్గుతున్నాడు చిరంజీవి. ఊపిరి కష్టంమీద అందుతూంది. నోటి కడ్డంగా ఉన్న రుమాలంతా రక్తంతో ఎర్రగా తడిసిపోయింది. కాళ్లు నిస్సత్తువగా అయిపోయి నించున్న చోటనే కూలబడిపోయాడు. రక్తం నోటినిండుగా వచ్చింది. శరీరం వణుకుతూంది. చేతిలోని సంచి పక్కకు పడిపోయింది.

వర్షం తగ్గిపోయింది. చిరంజీవి వెళ్లవలసిన రైలు పెద్దగా కూత వేసుకుంటూ వచ్చి ఆగింది. కాని, చాలా ఆలస్య మయిపోయింది. చిరంజీవి లేవలేదు. చాలామంది ప్రయాణికులు అతని చుట్టూ మూగారు.

"పాపం, చిన్న వయసే!"

కూత వేసి కదిలింది రైలు. చిరంజీవి ఎదురుచూసిన రైలు చిరంజీవి లేకుండానే కదిలింది. ★